శిరిపురపు రాధాకృష్ణ

# యశస్వి



శిరిపురపు రాధాకృష్ణ

# యశస్వి

**మనిషి జీవితమే ఒక సంగ్రామం. వున్నదాంతో తృప్తి కలగకపోవడం, లేనిదానికోసం ప్రాకులాడటమే జీవన పోరాటం. ఆ సంగ్రామంలో గెలుపు ఓటమిలను చవిజూస్తూ, తప్పులు చేస్తూ మళ్ళీ వాటిని సరిదిద్దుకుంటూ ఆఖరికి అసువులు బాయటమే జీవిత పరమావధి. ఇందులో డబ్బుదే ప్రధాన పాత్ర కాదు.అన్నీ వున్నవాడికి కూడా తనకే తెలియని ఏదో అసంతృప్తి, జీవితం మీద విరక్తి కలగటం స్వయంకృతమే. ఇలాంటి ఒక వ్యక్తి జీవితమే ఈ కథ.**

****

వేసవి శలవులైన తర్వాత ఆర్ట్స్ కాలేజీని ఆ రోజే తెరిచారు. వాతావరణం చాలా కోలాహలంగా వుంది. ఎకడమిక్ ఇయర్ ప్రారంభం కావటంతో కొత్త విద్యార్ధుల అడ్మిషన్లు జరుగుతున్నాయి. బెదురు చూపుల్తో కాలేజీలోకి అడుగుపెడ్తున్నారు కొత్త స్టూడెంట్స్. కొంతమంది సీనియర్ స్టూడెంట్లు కాలేజీ గేటు ముందే కాపుకాసారు కొత్తవారిని రాగింగ్ చేయటం కోసం.

ఇంతలో ఒక కొత్త బెంజ్ కారులో ఒక ఇరవై ఏళ్ల అబ్బాయి కాలేజీ ముందు దిగాడు. ఆరడుగుల ధృఢమైన విగ్రహం, తెల్లటి లాల్చీ, పైజమా ధరించి, నుదుట చిన్న కుంకం బొట్టుతో కారు దిగిన అతన్ని కుతూహలంగా చూశారు ఆ ప్రాంగణంలో నిలుచున్న వారంతా. చిరునవ్వుతో వారివంక పలకరింపుగా చూసి తలవంచుకుని కాలేజీలోకి వెళ్ళాడు. అతని చేతిలో ఒక ఫోల్డర్ ఫైల్ వుంది. అడ్మిషన్లు జరుగుతున్న హాల్లోకి వెళ్ళాడు. అప్పటికి సరిగ్గా

ఉదయం 10.30 గంటలైంది. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇంటర్ లో వచ్చిన మార్కుల్ని బట్టి బి.ఏ. కోర్స్ కి అప్లికేషన్ పెట్టుకున్న స్టూడెంట్స్ ని మైకులో పిలవటం మొదలైంది. మైకులో "యశస్వీ" అనే పిలుపు వినబడింది. మొదటి పేరే తనది కావటంతో లేచి అడ్మిషన్లు సిబ్బంది ఎదుటకి వెళ్ళాడు.

ఇంటర్ లో టాప్ మార్క్స్ తెచ్చుకొన్న అతను బి.ఏ. లో తెలుగు లిటరేచర్ ఎంచుకోవటంతో అడ్మిషన్లు కండక్ట్ చేస్తున్న లెక్చరర్లు అతన్ని ఒకింత ఆశ్చర్యంగా చూశారు. అతని మార్క్స్ లిస్టులు, ఇంటర్ సర్టిఫికేట్ అన్నీ చెక్ చేసి అతనికి అడ్మిషన్ ఇస్తున్నట్లు ఎనౌన్స్ చేశారు. నిదానంగా, పొందికగా తన ఒరిజినల్ సర్టిఫికెట్లన్నీ ఒక క్రమపద్ధతిలో పెట్టి కాలేజీ వారికి సమర్పించి థాంక్స్ చెప్పి వెళ్తున్న అతన్ని చూస్తూండిపోయారు. అతను అదే నిదానంతో హాల్లోంచి బయటికి వచ్చి తానొచ్చిన కార్లో వెళ్లిపోయాడు. ఇంటికి వెళ్ళి తన తండ్రి ప్రద్యుమ్నరావుకి, తల్లి యశోదకి తాను తెలుగు లిటరేచర్ గ్రూప్ ఎంచుకున్నట్లు చెప్పాడు. తల్లి ఏమీ కామెంట్ చేయలేదు. తండ్రి మాత్రం నవ్వుతూ "ఒకే. మై బోయ్ " అనేశాడు.

వారం రోజులు ముగిసేసరికి కొత్త అడ్మిషన్లు పూర్తి అయ్యాయి. బి.ఏ. తెలుగు లిటరేచర్ గ్రూప్ తీసుకొన్న స్టూడెంట్స్ ఆ ఏడాది మొత్తానికి 10 మందే తేలారు. వాళ్ళలో ముగ్గురు ఆడపిల్లలు. ఆరోజు నుండి కాలేజీలో తరగతులు ప్రారంభమయ్యాయి.

***

ప్రతి రోజు తెల్లటి లాల్చీ, పైజమా ధరించి కాలేజీకి వెళ్తున్న కొడుకుని చూసి " వీడి పంథానే వేరు" అనుకున్నారు పేరెంట్స్. కొడుకులో రోజురోజుకీ వయసు తెస్తున్న మార్పుల్ని

ఆసక్తిగా గమనిస్తూండేవారు. కాలేజీ తెరిచి మూడునెలలు గడిచిపోయాయి. తెల్లటి దేహ ఛాయ, ఆరడుగుల ఎత్తు, కోటేరులాంటి ముక్కు, సన్నటి మీసకట్టుతో ఆకర్షణీయమైన రూపంలో వున్న కొడుకిని చూసి మురిసిపోయేవారు తల్లిదండ్రులు. కాలేజీలో అతన్ని గమనిస్తున్న స్టూడెంట్లకి, లెక్చరర్ల కి అతనో ప్రత్యేకమైన వ్యక్తిగా కనిపించాడు. నిదానం, అణకువ, గంభీరమైన కంఠధ్వని అతనికున్న అదనపు ఆకర్షణలు. ఎంతో తప్పనిసరైతేనే ఇంగ్లీష్ లో మాట్లాడటం అతనికున్న అలవాటు. ఎప్పుడూ అతని మొహంలో కోపం, చిరాకు లాంటివి కనిపించవు. ఈ క్వాలిటీలన్నీ అతని క్లాస్ లోని గర్ల్ స్టూడెంట్స్ కి అతనంటే అమితాసక్తిని కలిగించాయి. ముగ్గురు ఆడపిల్లల్లో శ్వేతాంబరి అనే పిల్ల చాలా చలాకీ. అందగత్తె కూడా. క్లాస్ రూంలో ఎప్పుడూ తలవంచుకుని తెలుగు గ్రంధాలేవో ముందేసుకుని చదువుతూ కూర్చొనే యశస్వి తో మాట్లాడాలని ప్రతిరోజూ ప్రయత్నించేది. కానీ ఏమీ పట్టనట్టు అన్నిటికీ చిరునవ్వుతో చూడటం తప్ప నోరుతెరిచి ఏనాడూ మాట్లాడని యశస్వి పట్ల ఆ అమ్మాయికి మరింత ఆసక్తి పెరిగింది. పాఠాలు చెప్పే లెక్చరర్ వంక చూడకుండా క్రీగంట యశస్వినే గమనిస్తూ కూర్చునేది.

***

ఆ రోజు రాత్రి కాలేజీ లైబ్రరీ నుంచి తెచ్చుకున్న పోతన భాగవతాన్ని చదువుతున్న యశస్వికి టైమ్ తెలియలేదు. రాత్రి పది గంటలైనా కొడుకు రూమ్ లో లైట్ వెలుగుతూడటం చూసి ప్రద్యుమ్నరావు వచ్చి

"ఏం కన్నా ! ఇప్పుడేం చదువురా ? లైటు తీసి పడుకో, టైమ్ పది దాటుతోంది " అన్నాడు.

“ పడుకొంటాన్లే నాన్నా! పోతన రాసిన గజేంద్ర మోక్షం ఘట్టాన్ని చదువుతున్నాను. చాలా బాగుంది. ఒకటికి రెండుసార్లు చదువుతుంటే కొత్త అర్ధాలు స్ఫురిస్తున్నాయి” అన్నాడు యశస్వి. ఈ పద్యం వినండి అంటూ చదివాడు.

*“ సిరికిం జెప్పడు, శంఖచక్ర యుగముం జేదోయి సంధింపడే*

*పరివారంబును జీరడభ్రకపతిం బన్నింపడాకర్ణికాం*

*తర ధమిల్లము జక్కనొత్తడు; వివాద ప్రోద్ధిత శ్రీ కుచో*

*పరిచేలాంచలమైన వీడడు గజ ప్రాణావనోత్సాహియై ”*

అర్ధవంతంగా కొడుకు చదివిన పద్యాన్ని విన్నాడు ప్రద్యుమ్నరావు. కొడుకు మొహంలో కనిపిస్తున్న అలౌకిక ఆనందాన్ని చూసి ఒకింత విస్మయం చెందాడాయన.

***

ఆ రోజు రాత్రి ప్రద్యుమ్నరావుకి నిద్రపట్టలేదు. ఆయనకి కోట్లాది రూపాయల ఆస్థినిచ్చాడు దేవుడు. రెండు మూడు తరాలవారు కూర్చొని తిన్నా తరగనంత సంపద. ప్రతి ఏడూ లక్షల్లో ఆదాయం వచ్చి పడుతోంది. ఆయనకున్న వ్యాపారాలు అలాంటివి. హైద్రాబాద్ లో ఐదు పెద్ద అపార్ట్ మెంట్లు, ఫామ్ హౌసు, ఆదిలాబాద్ కాటన్ జిన్నింగ్ మిల్లు, నిజామాబాద్ లో పిత్రార్జితమైన 50 ఎకరాల వ్యవసాయ భూములు, రెండు పెద్ద ఇళ్ళు, వీటన్నిటి మీదా నెల తిరిగేసరికి 10 లక్షల ఆదాయం వస్తుంది. పైగా ఆయనికి యశస్వి ఒక్కడే సంతానం. ఆ తర్వాత పుట్టిన ఇద్దరు పిల్లలూ పురిట్లోనే పోయారు. డాక్టర్ల సలహామేరకి ఏటా పురుళ్ళతో తన భార్య ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆపరేషన్ చేయించాడు ప్రద్యుమ్న రావు. ఒక్కగానొక్క కొడుకుని జాగ్రత్తగా పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి తన ఆస్థికి

వారసుడ్ని చేస్తే సరిపోతుందని, మంచి పిల్లని తెచ్చి పెళ్ళిచేసి మనవలతో తన శేషజీవితం గడిచిపోతుందని ఆశించాడు.

కొడుక్కి మూడేళ్లు నిండాక జాతకం రాయించాడు ప్రద్యుమ్నరావు. తన ఇంటి పురోహితుడు, జ్యోతిష్కుడు అయిన వెంకట రమణయ్య సిద్ధాంతి యశస్వి జాతకం చూసి

" ఈ పిల్లవాడు మహామేధావి, మహర్జాతకుడూ అవుతాడు. కానీ ఇతని జీవితంలో ఏభయ్యో ఏడు దాటగానే పెను మార్పు సంభవిస్తుంది. ఇతనికి ఐహిక సుఖాలపట్ల విముఖత పెరుగుతుంది. దైవచింతన లో గడిపేందుకు తన జీవిత పంథాను మార్చుకుంటాడు, ఒక రకం గా చెప్పాలంటే గౌతమ బుద్ధుడిలా!" అన్నాడు. ఎందుకో ఆ జాతకాన్ని నమ్మాలని అనిపించలేదుగానీ చాలా వ్యాకులపడ్డారు ప్రద్యుమ్నరావు దంపతులు. తమకు ఒక్కగానొక్క కొడుకు మంచి చదువులు చదివి అందమైన పిల్లని పెళ్లిచేసుకుని పిల్లాపాపాలతో తమ కళ్లెదుట వుంటాడని ఆశిస్తున్న ఆ దంపతులకి సిద్ధాంతి చెప్పిన మాటలకి ఆందోళన చెందారు.

" పిల్లవాడిలో వేరే ఏ కారణంగానైనా మార్పు వచ్చే అవకాశం వుందేమో చూడడండి. ఒక్కగానొక్క కొడుకు, కోట్లరూపాయల ఆస్థికి వారసుడు, ఏభై ఏళ్లకే సన్యాసిలాగా మారటం ఏంటండీ ?" అన్నారు.

" లేదు ప్రద్యుమ్నరావుగారూ!. ఇతనికీ పెళ్లవుతుంది. అనుకూలవతి, గుణవతి అయిన భార్య లభిస్తుంది. సంతాన యోగం కూడా వుంది. కానీ నేను చెప్పిన మార్పు ఏభై ఏళ్ళు దాటగానే వచ్చేది ఖాయంగా కనిపిస్తుంది ." అన్నాదు సిద్ధాంతి.

***

యశస్వి కాలేజీ లో చేరాక ఒక రోజు సిద్ధాంతి చెప్పినవి గుర్తుకొచ్చి మరింత ఆందోళన పడ్డాడు ఆయన.

భార్య యశోదని చూసి " యశస్వి కి తన స్నేహితుల్లాగా సరదాలు, షికార్లు ఏవీ వుండవేంటి ? ఎప్పుడూ ఏవో పుస్తకాల్లో మునిగిపోయి వుంటాడు. వయసుకు తగ్గట్టు సరదాలుండాలి కదా !" అన్నాడు.

" అవునండీ. ఎప్పుడూ తపస్సు చేస్తున్నమహాముని లాగా కూర్చొని వుంటాడు. వాణ్ని చూస్తే నాకు చాలా బెంగగా వుంది. నేనిచ్చిన పాకెట్ మనీ వాడి దగ్గర అలాగే వుంటుంది ఎన్ని రోజులు పోయినా. ఏమీ ఖర్చులు చేయడు. ఆదేమంటే " నాకేం ఖర్చులుంటాయి?" అంటాడు. వీడిలాగైతే ఎలాగండీ ?" అంది ఆవిడ ఆందోళనగా. యశోదకి ఎందుకో తను, తన భర్త కూడా యశస్వి విషయంలో చేయవలసిన పనులేవో చేయటంలేదనిపించింది. ఇలాగే వదిలేస్తే కొడుకులో పూర్తిగా జడత్వం వస్తుందేమోనని భయపడింది.

***

తెలుగు లిటరేచర్ బి.ఏ. చదువుతున్న ముగ్గురు ఆడపిల్లల్లో శ్వేతాంబరి అనే అమ్మాయి చాలా చలాకీ. ప్రతి రోజూ పంజాబీ డ్రెస్సుల్లో కాలేజీకి వస్తుంది. ఆ అమ్మాయి దూకుడు, చలాకీతనం అందరినీ ఆకర్షించేవి. ఆ అమ్మాయి ఏదొక వంకతో యశస్వితో మాట్లాడటానికి ప్రయత్నించేసేది. ఆ అమ్మాయి దృష్టి ఎప్పుడూ తన మీదే వుండటం గమనించినా యశస్వి ఆమె గురించి పట్టించుకోలేదు. అతనికి తనపట్ల వున్న నిరాసక్తత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yasasvi**

* * *